క్లుప్తంగా

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే


శ్రీశైలం దేవస్థానంలో ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: శ్రీశైలం మల్లికార్జునస్వామిని శనివారం ఉదయం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాధవి దంపతులు దర్శించుకున్నారు. శ్రీశైలం దేవస్థానాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి సందర్శించారు. ఆలయంలో ఎమ్మెల్యేలకు ఆలయ పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను వేదపండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

క్రీడల్లో రాణించాలి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న జూనియర్ ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు, షీల్డు ప్రదానం చేశారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. క్రీడారంగంలో ప్రతిభ చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తే వారు మరింత రాణించగలుగుతారన్నారు. క్రీడల్లో ఓటమి ఎదురైనా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌నాయక్, హీరాసింగ్ నాయక్, రాజేశ్‌గౌడ్, స్టాలిన్ కిషన్, యాదగిరి, రాము, మల్లేశ్, తులసీరాం, శివ, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని పెద్దూర్ తండాకు చెందిన కిరణ్ అనారోగ్యానికిగురై శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రూ. 3వేలు ఆర్థిక సాయం చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో యాదయ్య మృతి చెందాడు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు ప్రసాద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నగదుతో పాటు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా పబ్లిసిటీ సెల్ కన్వీనర్ మహేశ్, శ్రీను, కృష్ణ, చందర్, రవీందర్, గోపాల్, పాండు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శం

సందడి నరేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

ఆమనగల్లు: సేవా కార్యక్రమాల నిర్వహణలో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శంగా ఉన్నాయని డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ సందడి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్‌లు సందడి నరేందర్‌రెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, రాంరెడ్డి లయన్స్‌కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ శేఖర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో కడ్తాల్ మండల కేంద్రంలో మూడు నెలల పాటు రాగి జావా పంపిణీ కేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం ఉన్నవారు లయన్స్‌క్లబ్ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ కోశాధికారి కొర్వి వెంకటయ్య, పీఆర్వో పాషా, సభ్యులు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, హరికాంత్‌రెడ్డి, జూలురి రమేశ్, చంద్రశేఖర్, కండె ఓంకారం, మిట్టపల్లి అంజయ్య, వీరబొమ్మ భిక్షపతి, కండె సత్యం, రాంరెడ్డి, గంప వెంకటేశ్, చేగూరి వెంకటేశ్, ఎంగలి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నియోజకవర్గంలోని పలు హనుమాన్ దేవాలయాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని అంగడిబజారు హనుమాన్ దేవాలయంలో, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో పూజారులు రామకృష్ణ శర్మ, పతంగి నాగఫణి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.


ఆమనగల్లులో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్న భక్తులు


ఆమనగల్లు: హనుమాన్ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు


తుర్కయంజాల్: ఎన్‌ఎస్‌ఆర్ నగర్‌లో పాల్గొన్న నాయకులు


కడ్తాల్: హనుమాన్ ఆలయంలో పూజలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్


మాడ్గుల: కోల్కులపల్లిలో హనుమాన్ చాలిసా పారాయణం చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధ

నేడు జెండా ఆవిష్కరణ

తలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి శనివారం తెలిపారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు కిలోకు రూపాయల చొప్పున ఈ విధంగా ఉన్నాయి. టమాటా లోకల్ 23, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 50, కాకర 38, బీర 35, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 16, క్యారెట్ 40. దొండ 18, ఆలు 28, ఉల్లి 28, గోకర 45, దోస 19, సొర 11, పొట్ల 15, అరటి 09, చిక్కుడు 75, అర్వి 40, మునగ 40, చిలగడదుంప 65, బీట్‌రూట్ 19, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 95, కాప్సికమ్ 45. ఈ ధరలు ఆదివారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

వనస్థలిపురంలో...

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజారులలో కూ రగాయల ధరలు (కిలో... రూపాయల్లో)... టమాట 27, వంకా య 23, బెండ 40, పచ్చి మిర్చి 50, కాకర 38, బీర 35, క్యాబేజి 16, ఫ్రెంచి బీన్స్ 95, క్యారెట్ 40, దొండ 15-18, చిక్కుడు 75, గోకర 45, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలు 28, దోస 19, సొర 11, పొట్ల 15.

చదువుతోనే పేదరిక నిర్మూలన


గ్రామస్తులతో మాట్లాడుతున్న మురళి

మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి

యాచారం: చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ విద్య, పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై శనివారం చింతపట్ల, నల్లవెల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత విద్యావంతులు పాఠాలు బోధించే ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను ఎందుకు పంపడం లేదు, అధిక ఫీజులు చెల్లించి ప్రయివేట్ పాఠశాలలకు ఎందుకు పంపుతున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో సరైన విద్య అందించడం లేదనే ప్రయివేట్ పాఠశాలలకు పంపుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సమాన విద్య అందాలంటే కేవలం ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా అధిక నిధులు మంజూరు చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కావాల్సిన సౌకర్యాల కల్పనలో దాతలు సహకారం అందించాలని కోరారు. చింతపట్ల గ్రామంలో ప్రభుత్వ బడులకు చేస్తున్న దాతల సహకారాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్, మల్లేశ్, సాబేర్, ప్రొఫెసర్ పద్మజా తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత


ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

ఆమనగల్లు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. దైవ కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ నిర్వాహకులకు వైస్ ఎంపీపీ ఆనంద్, దశరథ్‌నాయక్‌లు రూ. 50వేలు విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచులు హరిచంద్‌నాయక్, నంద్యానాయక్, పాండునాయక్, శ్రీనునాయక్, భీమా, లక్ష్మణ్, పాండు, సక్రు, అంజి, మహేశ్, కోటియా, జగన్, గణేశ్, హరి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయించొద్దు


ఆమనగల్లు: ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ అరుణకుమారి


కడ్తాల్: రావిచేడులో తనిఖీ చేస్తున్న ఏఓ శ్రీలత

వ్యవసాయాధికారి అరుణకుమారి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్

ఆమనగల్లు: విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్‌లు హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని ఫర్టిలైజర్స్, సీడ్స్ షాపులను శనివారం ఏఓ అరుణకుమారి, డీటీ వినోద్‌కుమార్, పోలీస్ కానిస్టేబుల్ శివకుమార్ తనిఖీ నిర్వహించారు. ఆయా షాపులలో విక్రయానికి సిద్ధంగా ఉన్న పత్తి, వరి, మొక్కజొన్న, కందుల విత్తనాలను వాటికి సంబంధించిన ఇన్‌వాయిస్‌లను తనిఖీ చేశారు. ఈపాస్ ద్వారా ఎరువులను విక్రయించాలని వారు సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినా, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: రావిచేడు గ్రామంలోని పలు ఫర్టిలైజర్, విత్తనాల షాపులను వ్యవసాయాధికారి శ్రీలత తనిఖీ చేశారు. ఆయా షాపులలో ఉన్న విత్తనాల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ విత్తనాలు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఏఈఓ వందన, డీలర్లు పాల్గొన్నారు.

గుప్త నిధులు ఉన్నాయంటూ నమ్మించి..

రూ. 3 లక్షలను ఎత్తుకెళ్లిన ముగ్గురు వ్యక్తులు

యాచారం: మీ ఇంట్లో గుప్త నిధుల లంకెబిందెలు ఉన్నాయి, తవ్వితే కోటీశ్వరులం కావచ్చు అంటూ ఓ మహిళను మోసం చేసి రూ. 3 లక్షల నగదును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వివరాలు.. మండలంలోని గునుగల్ గ్రామానికి చెందిన బందెల రమ్య తన కుటుంబ సభ్యులతో కలిసి మే 24న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లింది. అక్కడ మహేశ్, మల్లికార్జున్, శివశంకర్‌లు ఆమెకు పరిచయమయ్యారు. రమ్యతో నీ జాతకం బాగుంది, మీ ఇంట్లో గుప్త నిధుల లంకె బిందెలున్నాయి. తవ్వితే నీవు కోటీశ్వరలవుతావని నమ్మించారు. వారి మాటలను నమ్మిన రమ్య గత నెల 30 (శుక్రవారం) ఇంటికి పిలిపించింది. నిధుల తవ్వకాలకు రూ. 3 లక్షలు ఖర్చు అవుతాయని రమ్యకు చెప్పారు. ఇంట్లో ఊరికనే గుంత తీస్తే అందులో దేవుడి విగ్రహం, చిన్న గిన్నెలు ఉన్నాయి, దీంతో అప్పటికే రూ. 3 లక్షలతో ఆ ముగ్గురు పరారైన విషయం తెలుసుకుని మోసపోయినట్లు గుర్తించిన ఆమె శనివారం యాచారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ముగిసిన యోగా శిక్షణా తరగతులు

హుడాకాంప్లెక్స్: గురు నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల వ్యక్తిత్వ వికాస యోగా శిక్షణా తరగతులు చివరి రోజు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కదారి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేసవి శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యోగా సాధన పిల్లల్లో మనో నియంత్రణ, మానసిక ఒత్తిడిని అధిమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా గురువు ఇస్మాయిల్ గురుజీ మాట్లాడుతూ.. భారతీయ ఆధ్యాత్మిక విలువలు మనిషిని నైతికంగా, శారీరకంగా అభివృద్ధిలోకి తీసుకొస్తాయని, ప్రతి విద్యార్థి యోగా సాధన ద్వారా తమ జీవితాలను ఉత్తమంగా, ఉన్నతంగా మార్చుకోవాలని తెలియజేశారు.

డిప్యూటీ మేయర్‌కు మాతృవియోగం

బడంగ్‌పేట్: బాలాపూర్‌కు చెందిన బడంగ్‌పేట్ మున్సిపల్ కా ర్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌కు మాతృవియోగం జరిగింది.ఇబ్రాం నర్సమ్మ ఇంట్లోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, మే యర్ చిగురింత పారిజాత, కమిషనర్ రఘు, కార్పొరేటర్లు, స్థానికులు,కార్పొరేషన్ సిబ్బంది,కుటుంబ సభ్యులు, పలువురు అధికా రులు బాలాపూర్‌కు చేరుకుని నివాళులు అర్పించారు. డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌తోపాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సబితారెడ్డి ఓదార్చారు.

తనిఖీలు

కందుకూరు: పలు గ్రామాల్లో శనివారం ఫర్టిలైజర్, సీడ్ దుకాణాల్లో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల్లో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు చేపడితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు తప్పకుండా షాపుల నుంచి రసీదు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలత

- రికార్డులన్నీ సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవు
- అడిగిన వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలి
- ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో డీఆర్‌డీఓ శ్రీలత

ఇబ్రహీంపట్నం: ఉపాధి హామీ పథకం విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, ఏడు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని డీఆర్‌డీఓ అధికారిణి శ్రీలత హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండల ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ నివేదిక సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామాల వారిగా జరిగిన ఉపాధి పనులు, రికార్డుల నమోదు తదితర విషయాలపై సామాజిక తనిఖీ బృందం నివేదికను సమర్పించింది. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించిన ఏడు రిజిస్టర్ల రికార్డులు సక్రమంగా నిర్వర్తించని పంచాయతీ కార్యదర్శులపై, మస్టర్స్‌ను పని ప్రదేశంలో సక్రమంగా నిర్వహించని క్షేత్రస్థాయి సహాయకులపై కొలతలు తీసి ఎంబీలు సరిగా నిర్వహించని సాంకేతిక సహాయకులపై చర్యలుంటాయని శ్రీలత హెచ్చరించారు. పని కోరుకునేవారికి వెంటనే వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని తెలిపారు. కూలీలకు వారంలో ఎంత చెల్లించారో ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో ఉపాధి హామీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అటవీ శాఖ ఆధ్వర్యంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 31మార్చి వరకు, జరిగిన 403 ఉపాధి పనులకు రూ. 4,22,82,609 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆమె వివరించారు. ఉపాధి హామీ కింద 328 పనులకుగాను కూలీలకు వేతనం రూపేణ రూ. 1,96,26,453 చెల్లించారన్నారు. సామగ్రి ఖర్చు రూ. 8,84,406, మొత్తం రూ. 2,05,10,860 కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 62 పనులకుగాను కూలీలకు వేతనం రూపేణ 35,404, సామగ్రి ఖర్చు రూ. 1,58,47,976 మొత్తం 1,58,83,380 ఖర్చు చేయగా, అటవీశాఖ ఆధ్వర్యంలో 13 పనులకుగాను వేతన రూపంలో 35,21,461, సామగ్రి ఖర్చు 23,66,908 మొత్తం 58,88,369 ఖర్చు పెట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సుభాషిణి, ఏపీడీ సక్రియ నాయక్, క్వాలిటి కంట్రోల్ అధికారిణి పద్మ, అంబూడ్స్ పర్సన్ సునీత, ఎంపీడీఓ క్రాంతికిరణ్, ఏపీఓ తిరుపతాచారి, సామాజిక తనిఖీ రాష్ట్ర రీసోర్స్ పర్సన్ వెంకన్న, విజిలెన్స్ అధికారి కొండయ్యలు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికే లోక్ అదాలత్

ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప

ఆమనగల్లు: వివిధ కేసులను రాజీద్వారా పరిష్కరించుకోవడానికి ఈ నెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప పేర్కొన్నారు. పట్టణంలోని ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో శనివారం పోలీస్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ వివిధ కేసుల్లో ఉన్న బాధితులు లోక్ అదాలత్‌కు హాజరై రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ విషయంలో పోలీసులు కూడా అవగాహన కల్పించి కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీ కార్తిక్, ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్, కడ్తాల్ సీఐ శివప్రసాద్, మాడ్గుల సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్, ఆమనగల్లు ఎస్ఐ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల అమరజ్యోతి ర్యాలీ


ఇబ్రహీంపట్నం: ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


ఆమనగల్లు: నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం నగరంలోని గన్‌పార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, స్థానిక మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు ఈ ర్యాలీకి తరలివెళ్లారు.

అమరవీరులకు నివాళి

ఆమనగల్లు: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళిగా శనివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు కొవ్వత్తులతో ర్యాలీ అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, నాయకులు చలిచీమల సతీశ్, దేవేందర్, శివకుమార్, భీమయ్య, శివ, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.